క్లుప్తంగా

అంబేడ్కర్ విగ్రహాలకు మినహాయింపు ఇవ్వాలి

ఏలూరు (టూటౌన్): భారతదేశ ఎన్నికల కమిషన్ విడుదల చేసిన ఎన్నికల నియమావళిని స్వాగతిస్తున్నామని ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మెండెం సంతోష్ కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలు ఎన్నికల కోడ్ అమలు సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలను మినహాయించాలని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ పేరుతో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు ముసుగు వేయవద్దని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల చీఫ్ సెక్రటరీలు రెవెన్యూ శాఖకు సర్క్యులర్ విడుదల చేయాలని కోరారు. దీనిపై ప్రతి గ్రామ సచివాలయంలో వీఆర్వో, కార్యదర్శులకు సమాచారం ఇవ్వాలని సంతోష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

వైఎస్సార్ సీపీ జిల్లా యువజన ప్రధాన కార్యదర్శిగా సుందర్‌పాల్

ఏలూరు టౌన్: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ పదవుల్లో నియామకాలు చేపడుతూ ఆదేశాలు జారీ చేశారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. వైఎస్సార్ సీపీ ఏలూరు జిల్లా యువజన విభాగ ప్రధాన కార్యదర్శిగా దాసి సుందర్‌పాల్‌ను నియమించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయటంతోపాటు, వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయానికి తమవంతు కృషి చేయాల్సి ఉంది.

దెందులూరు ఆర్వోగా జేసీ లావణ్యవేణి



దెందులూరు: దెందులూరు నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్‌గా జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

17 నుంచి గ్రామాల్లో వైఎస్సార్ సీపీ కార్యక్రమాలు

దెందులూరు: వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఆదివారం నుంచి ఐదు రోజులు (మార్చి 17 నుంచి 21 వరకు) కార్యక్రమాలు నిర్వహించాలని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సూచించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేయాలన్నారు. గ్రామంలో ప్రతి గడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వంలో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి నాయకత్వంలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలందరికీ వివరించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ఒక ఓటు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరికి, మరో ఓటు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌కు వేయాలని ప్రజలకు వివరించి వారి మద్దతును కోరాలని ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి వివరించారు.

ఏలూరులో అభివృద్ధి 'బాటలు'

- రెండు దశల్లో ఏడు రోడ్ల అభివృద్ధి
- ఫిలాస్‌పేట రోడ్డు, మాదేపల్లి ఇందిరమ్మ కాలనీ రోడ్డు ఆధునికీకరణ
- ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని ప్రత్యేక శ్రద్ధ

ఏలూరు టౌన్: ఏలూరు నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఏలూరు నియోజకవర్గంలో ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందిస్తూనే...మరోవైపు నగరంలోని ప్రతి ప్రాంతాన్నీ అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో పనిచేస్తున్నారు. గతంలో టీడీపీ హయాంలో ఏమాత్రం అభివృద్ధి నోచుకోక ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఎమ్మెల్యే ఆళ్ళ నానితోపాటు, ఏలూరు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ నగరంలోని రోడ్లను మరమ్మతులు, అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టారు. ఏలూరు నగరపాలక సంస్థ, జిల్లా ప్రత్యేక నిధులను కలెక్టర్ కేటాయించి, రోడ్ల అభివృద్ధికి మార్గం సుగమం చేశారు.

రూ.2.50 కోట్లతో రోడ్ల అభివృద్ధి

ఏలూరు నగరంలో గతంలో ఐదేళ్ల అధికారంలో ఉన్న టీడీపీ ఏమాత్రం రోడ్లను పట్టించుకోకపోవటంతో పలు ప్రాంతాల్లో రోడ్లు ధ్వంసమయ్యాయి. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి రెండేళ్లు కరోనా మహమ్మారి విజృంభించడంతో అభివృద్ధి పనులు ముందుకు సాగలేదు. అనంతరం రెండేళ్లుగా ఏలూరు నగరంలోని అన్ని ప్రాంతాల్లోనూ రోడ్లను అభివృద్ధి చేసేందుకు ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళ నాని చర్యలు చేపట్టారు. నగరంలోని ఏడు రోడ్లకు మరమ్మతులు, నూతనంగా రోడ్డు నిర్మాణానికి రోడ్లు, భవనాల శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. సుమారుగా రూ.2.50 కోట్ల నిధులతో శరవేగంగా ఏడు రోడ్లను నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఏలూరు వన్‌టౌన్‌లోని ఫిలాస్‌పేట రోడ్డును, మాదేపల్లి ఇందిరమ్మ కాలనీ ప్రజల కష్టాలకు చెక్ పెడుతూ రోడ్డు నిర్మాణం చేశారు. ఇక వన్‌టౌన్‌లోని బిర్లాభవన్ సెంటర్ నుంచి ఏఆర్‌డీజీకే స్కూల్ నుంచీ మార్కెట్ వరకూ నూతనంగా రోడ్డు నిర్మాణం చేపట్టారు. మరడాని రంగారావు కాలనీ ప్రాంతంలోనూ కొత్తగా రోడ్డు నిర్మించారు. ఇక రెండవ దశలో ఏలూరు సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల సెంటర్ నుంచి శాంతినగర్ మీదుగా సీఆర్‌ఆర్ పబ్లిక్ స్కూల్ వరకూ రోడ్డు మరమ్మతులు, వంగాయగూడెం సెంటర్ నుంచీ క్యాన్సర్ హాస్పిటల్ వరకూ, పాతబస్టాండ్ సెంటర్ నుంచి తూర్పు లాకుల వరకూ ప్రధాన రహదారులకు మరమ్మతు పనులు చేస్తున్నారు. అనంతరం కొత్తగా రోడ్లు నిర్మిస్తున్నారు.



నూతనంగా అభివృద్ధి చేసిన ఏలూరు వన్‌టౌన్ ఫిలాస్‌పేట రోడ్డు



ఏలూరు మాదేపల్లి ఇందిరమ్మ కాలనీలో నూతనంగా నిర్మించిన రోడ్డు



ఏలూరు బిర్లాభవన్ సెంటర్ నుంచి అభివృద్ధి చేసిన రోడ్డు

ఎమ్మెల్యే నానితోనే అభివృద్ధి



ఏలూరు నియోజకవర్గంలో అభివృద్ధి వేగవంతం ఎమ్మెల్యే ఆళ్ళనానితోనే సాధ్యం. ప్రజలకు ఐదేళ్ల కాలంలో సంక్షేమ పథకాలు అందించటంలో కృషి చేస్తూనే, మరోవైపు అభివృద్ధి పనులు చేయిస్తున్నారు. ఏలూరు ఫిలాస్‌పేట రోడ్డుపై ప్రయాణానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. గతంలో టీడీపీ హయాంలో రోడ్లను పట్టించుకోకపోవటంతో ఇప్పుడు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో నూతనంగా రోడ్లను నిర్మిస్తున్నాం.

– సుంకర చంద్రశేఖర్, 6వ డివిజన్ కార్పొరేటర్, ఏలూరు

ప్రగతి వేగవంతం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన ప్రాంతాల్లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. ఏలూరు నగరంలో ఎమ్మెల్యే ఆళ్ళనాని ఆధ్వర్యంలో ప్రతి ప్రాంతాన్నీ అభివృద్ధి చేశారు. వైఎస్సార్ సీపీతోనే ప్రగతి వేగవంతం. వందల కోట్ల నిధులతో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించారు. గతంలో టీడీపీ పాలనలో ఏలూరులో ఎక్కడా అభివృద్ధి జరిగిన దాఖలాల్లేవు.

– బండ్లమూడి సునీల్‌కుమార్, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి, ఏలూరు

సంతోషం వ్యక్తం చేస్తున్న ప్రజలు



సీఎం వైఎస్ జగనన్న, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళనాని సారథ్యంలో ఏలూరు నగరంలో అభివృద్ధి బాటలు పడుతున్నాయి. ప్రతిపక్ష పార్టీలన్నీ కేవలం ఆరోపణలు చేయటమే తప్ప, గతంలో వారు చేసిన అభివృద్ధిని చెప్పుకునేందుకు ఏమీ లేవు. ఏలూరులోని ప్రతి ప్రాంతంలోనూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం హయాంలో కొత్తగా రోడ్లను వేయటంతో ఆ ప్రాంతాల్లోని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

– ఎస్‌కే రిజ్వాన్, వైఎస్సార్ సీపీ ముస్లిం మైనార్టీ నాయకులు, ఏలూరు

సర్వమానవాళి సమాజ శాంతి కోసం కృషి చేయాలి

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): సర్వమానవాళి సమాజ శాంతి కోసం కృషి చేయాలని, సాటి వారిని ప్రేమిస్తూ సోదరభావంతో మెలగాలని ముస్లిం నాయకుడు ఎస్‌కే మస్తాన్ భాషా అన్నారు. ఆదివారం స్థానిక అమీనాపేటలోని రిజర్వ్ పోలీస్‌లైన్ మసీదులో ముస్లిం సోదరులకు మస్తాన్ భాషా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. సాయంత్రం ప్రార్థనలు ముగిసిన అనంతరం ఉపవాస దీక్ష ముగించుకున్న ముస్లిం సోదరులకు ఇచ్చిన ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరులకు సేవ చేస్తే భగవంతునికి చేరువ అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కార్పొరేటర్ ఎండీ ఇలియాస్ పాషా, నాయకుడు అంబికా రాజా, నగరానికి చెందిన పలువురు సీపీఐ, సీపీఎం నాయకులు పాల్గొన్నారు. సుమారు 700 మంది పాల్గొని ఇఫ్తార్ విందు స్వీకరించారు.

వైఎస్సార్ సీపీలో చేరిక



దుగ్గిరాలలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరిన యువతతో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదవేగి : టీడీపీ కంచుకోట అయిన దుగ్గిరాలలో యువత భారీ సంఖ్యలో వైఎస్సార్ సీపీలో చేరారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాభివృద్ధికి, దెందులూరు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధికి ఆకర్షితులై పెదవేగి మండలం దుగ్గిరాల గ్రామానికి చెందిన టీడీపీ యువత గోరింకల నాని, భూపతి ఆనంద్, కోరు అమ్మన్ రాజ్, కలపర్తి నిఖిల్, పితా చరణ్, వంశీతోపాటు పలువురు ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి సమక్షంలో శనివారం రాత్రి వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారందరికీ కండువాలు కప్పి వైఎస్సార్ సీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, సొసైటీ అధ్యక్షులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

పెద్దింట్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

దెందులూరు: దెందులూరులో కాశీ కాలనీ సమీపంలోని పెద్దింట్లమ్మ ఆలయ 64వ వార్షికోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం ఆలయ అర్చకులు, నిర్వాహకులు వివిధ పుష్పాలతో అమ్మవారికి ప్రత్యేకాలంకరణ చేశారు. ఈ నెల 25న గోకర్ణేశ్వర జలదుర్గ అమ్మవార్ల కల్యాణం, ఎదుర్కోలు ఉత్సవం ఈ నెల 31న పెద్దింట్లమ్మవారి ఊరేగింపు నిర్వహించనున్నారు. ప్రతి రోజూ అమ్మవారి ఆలయంలో వివిధ ప్రాంతాలకు చెందిన భజన బృందాలతో భజన కీర్తనలు, అమ్మవారికి మేల్కొపు, శ్రీదేవి సుప్రభాతం, అఖండ దీపారాధన నిర్వహిస్తున్నారని వివరించారు.

రాచూరులో పల్లాలమ్మ ఆలయ వార్షికోత్సవం

ఉంగుటూరు: రాచూరులో పల్లా లమ్మ అమ్మవారికి ఆదివారం నుంచి వార్షికోత్సవ పూజలు ప్రారంభమయ్యాయి. ఆదివారం 11 రకాల విశేష ద్రవ్యాలతో అర్చకులు అమ్మవారికి అభిషేకాలు చేశారు. ఆలయ కమిటీ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి సభ్యులు ఆధ్వర్యంలో పూజలు చేస్తున్నారు. ఉత్సవాలు 19వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు శ్రీనివాసరావు తెలిపారు.

ముగిసిన శ్రీరామకోటి మహోత్సవాలు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): నగరానికి చెందిన శ్రీ రామకోటి విశ్వశాంతి సమాజం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 22వ తేదీ నుంచి ఈ నెల 16వ తేదీ వరకూ నిర్వహించిన 92వ శ్రీ రామకోటి మహోత్సవాలు ముగిశాయి. ఈ ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం ఉదయం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి, విశేష పూజలు చేశారు. అనంతరం నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి తీర్థ ప్రసాద వితరణ చేశారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి రామకోటి ప్రాంగణంలో అన్న సమారాధన కార్యక్రమంలో నగరానికి చెందిన సుమారు 2 వేల మంది భక్తులు పాల్గొని స్వామి వారి అన్న ప్రసాదం స్వీకరించారు. సాయంత్రం 6 గంటలకు పార్వతి బుర్రకథ బృందం వీర్నాల పార్వతి ఆధ్వర్యంలో వీరాభిమన్యు కథాంశాన్ని బుర్రకథ రూపంలో ప్రదర్శించారు. ఆమెకు వీర్నాల రాజేష్ బాబు, వీర్నాల దేవభిక్షం సహకారం అందించారు. శ్రీ రామకోటి విశ్వశాంతి సమాజం అధ్యక్షుడు గాదంశెట్టి రమేష్ బాబు కార్యక్రమాలు పర్యవేక్షించారు.



వీరాభిమన్యు బుర్రకథను చెబుతున్న వీర్నాల పార్వతి బృందం

ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ కార్యవర్గం ఎన్నిక

ఏలూరు (టూటౌన్): హేలాపురి ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు నగరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ఇఫ్టూ జిల్లా కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఈ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా లింగమల్లు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా బత్తిన శ్రీనివాసరావు, కోశాధికారిగా కె.ప్రసాదరావు, ఉపాధ్యక్షుడిగా కె.దేవరాజు, ఎస్. కృష్ణ, లక్కు వాసుదేవరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మైచర్ల శంకరరావు, సహాయ కార్యదర్శిగా కాకర్ల సహదేవుడు, ముంగర సాయి కృష్ణ, జె.నాగేశ్వరరావు, సభ్యులుగా పెచ్చెట్టి బాలకృష్ణ, కరిగిరి సత్యనారాయణ, కోడి రవి, పీవీవీ శ్రీనివాసరాజు, ఆకునూరి రమేష్ ఎన్నికయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు లింగమల్లు శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 40వేల క్లెయిమ్‌లను పరిష్కరించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. భవన నిర్మాణ సంస్థలో ఉన్న నిధులు కార్మికులకే వినియోగించాలని కోరారు. సాదాసీదా జీవనం సాగిస్తున్న ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్లను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.



హేలాపురి ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్‌కు నూతనంగా ఎన్నికైన కార్యవర్గం

సీఏఏను అన్ని పార్టీలూ వ్యతిరేకించాలి

ఏలూరు (టూటౌన్): మత ప్రాతిపదికన బీజేపీ తీసుకువచ్చిన సీఏఏను అంతా వ్యతిరేకించాలని సీపీఎం రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు పిలుపునిచ్చారు. స్థానిక అంజుమన్ పంక్షన్ హాల్లో సీపీఎం ఏలూరు కార్యదర్శి పి.కిషోర్ అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ.రవి, రాష్ట్ర కంట్రోల్ మిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజనాల రామ్మోహనరావు, ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షుడు ఎస్‌కె.మస్తాన్, జమాతే ఇస్లామిక్ సంస్థ అధ్యక్షుడు ఇస్మాయిల్ షరీఫ్, బీఎస్పీ ఏలూరు అధ్యక్షుడు రత్నబాబు మాట్లాడారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు దేశ ప్రజలను మత ప్రాతిపదికన విడగొట్టాలని చూస్తున్నాయని విమర్శించారు. బీజేపీ తెచ్చిన సీఏఏను కేరళ, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాలు తాము అమలు చేయమని ప్రకటించాయని అన్నారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు సీఏఏను వ్యతిరేకించాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు బి.సోమయ్య,ఎం.ఇస్సాక్, పి.ఆదిశేషు, కె.లెనిన్,షేక్ కరీముల్లా, కె.రామాంజనేయులు మాట్లాడారు. బి.జగన్నాథరావు, వి.సాయిబాబు, జె.గోపి పాల్గొన్నారు.



రౌండ్ టేబుల్ సమావేశంలో సంఘీభావం తెలుపుతున్న వివిధ పార్టీల నాయకులు

ఉచిత నేత్ర వైద్య శిబిరంలో పరీక్షలు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఏలూరు లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ మానేపల్లి రామారావు ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రామకోటి ప్రాంగణంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఉష గ్రూప్ సంస్థల అధినేత వీవీ బాలకృష్ణారావు సౌజన్యంతో నిర్వహించిన ఈ శిబిరంలో పాల్గొన్న వారికి వేమగిరి పరమహంస యోగానంద నేత్ర వైద్య శాలకు చెందిన వైద్యులు ఉచితంగా నేత్ర పరీక్షలు నిర్వహించారు. మొత్తం 144 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించి 18 మందికి శస్త్ర చికిత్స అవసరమవుతుందని గుర్తించి వారిని యోగానంద నేత్ర వైద్యశాలకు తరలించారు. 34 మందికి సబ్సిడీ ధరలకు కళ్లజోళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరస శ్రీనివాసు, బొలిశెట్టి సురేష్, చెన్నా వెంకట రామయ్య, అల్లం సుబ్బారావు పాల్గొన్నారు. ప్రతీ నెల మూడవ ఆదివారం ఏలూరులోని రామకోటి ప్రాంగణంలో ఉచిత నేత్ర వైద్యశిబిరాన్ని నిర్వహిస్తామని మానేపల్లి రామారావు కోరారు.



వైద్య శిబిరంలో నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య నిపుణులు

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	20	అరటి కాయ (1)	07–10
వంకాయలు (గులాబీ)	16	చిక్కుడు కాయలు	56
వంకాయలు (కాంతులు)	24	చామదుంపలు	58
వంకాయలు (తెలుపు)	38	ములక్కాడలు	05,07,10
బెండకాయలు	20	కంద	60
పచ్చిమిర్చి	30	బీట్‌రూట్	36
కాకర కాయలు	34–48	కీరా దోస	40
బీరకాయలు	30	ఫ్రెంచ్‌బీన్స్	80
బీరకాయలు (పందిరి)	34	అల్లం	150
క్యాబేజీ	32	కొత్తిమీర (కట్ట)	20
క్యారెట్	30–40	పాలకూర	10
దొండకాయలు	22	చుక్కకూర	10
బంగాళదుంపలు	28	తోటకూర	10
ఉల్లిపాయలు	24–28	గోంగూర	08
గోరుచిక్కుడు	34	పుదీనా	05
దోసకాయలు	20	బఠాణి	--
ఆనబకాయ (1)	15–20	క్యాప్సికమ్	70
పొట్లకాయ(1)	15–20	చిలకడదుంప	30

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	23
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	33
ఏలూరు – బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	41
ఏలూరు – తిరుపతి(ఇంద్ర)	19.00	23

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్‌ఈఎల్	21.45	4820	10
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	20
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	11
ఏలూరు –జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	28
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	26
ఏలూరు –ఈసీఐఎల్	22.30	4814	16
ఏలూరు –తిరుపతి	16.00	4830	25

అర్జీ ప్రసాద్‌కు ఘన నివాళి

ఏలూరు (టూటౌన్): ఏలూరు కార్పొరేషన్‌లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో మున్సిపల్ వర్కర్ల సమస్యలపై అనేక ఉద్యమాలు చేసి ఎన్నో విజయాలు సాధించిన నాయకుడు అర్జీ ప్రసాద్ పోరాటాల స్ఫూర్తితో మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ నిర్మాణానికి అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పలువురు పిలుపు నిచ్చారు. స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవన్‌లో ఆదివారం అర్జీ ప్రసాద్ సంతాప సభను నిర్వహించారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా ఆయన చిత్రపటానికి ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు కె.కృష్ణమాచార్యులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస డాంగే, సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య, ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు బండి వెంకటేశ్వరరావు, జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.



అర్జీప్రసాద్ సంతాప సభలో నివాళులర్పిస్తున్న నాయకులు, కార్మికులు

కుటుంబంలో ఒకరిని కోల్పోవడం తీర్చలేని బాధ

పెదవేగి : కుటుంబంలో ఒకరిని కోల్పోవడం అంటే ఎవ్వరూ తీర్చలేని బాధ అని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. చక్రాయగూడెంలో బొట్ల రామారావు తల్లి వీరమ్మ ఆదివారం మరణించగా ఆమె భౌతిక కాయానికి ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి నివాళులర్పించారు. జగన్నాథపురంలో రాచప్రోలు పెద్ద వెంకటరావు సంతాప సభలో ఎమ్మెల్యే పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



జగన్నాథపురంలో పెద్ద వెంకటరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ఠకు ఏర్పాట్లు

పెదపాడు: సత్యవోలులో గంగా పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ఠ పనులు వేగంగా సాగుతున్నట్లు ఉమ్మడి జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. పెదపాడు మండలంలోని సత్యవోలు, ఎస్ కొత్తపల్లి గ్రామస్తులు నిర్మిస్తున్న గంగా పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ఠకు ఏర్పాట్లు, యాగశాల పనులు, అన్నసమారాధన స్థలాన్ని ఆదివారం ఆమె పరిశీలించారు. ఈనెల 23 నుంచి 27వరకు నిర్వహించనున్న ప్రతిష్ఠా మహోత్సవంలో పరిసర ప్రాంత ప్రజలు పాల్గొనాలని కోరారు. 27న బుధవారం సమస్త యంత్ర విగ్రహ, ధ్వజ, శిఖర ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహిస్తారని చెప్పారు. 27న అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏలూరు నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, సర్పంచ్ రంభ ఉమామహేశ్వరి, ఎంపీటీసీ రంభ నాగరాజు, ఆలయ కమిటీ సభ్యుడు బొమ్మి ప్రభాకరరావు, కొట్నాన వెంకట్రావు, గండివలస బాలకృష్ణ, టంగుడు ఆంజనేయులు, ఉపసర్పంచ్ పెంకి శ్రీనివాస్ పాల్గొన్నారు.



సత్యవోలులో కరపత్రాలను విడుదల చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

రేపు కైకరంలో ఉచిత వైద్యశిబిరం

ఉంగుటూరు: కైకరం వనచర్ల ఫంక్షన్ హాలులో మంగళవారం వెన్నెముక, ఎముకలకు సంబంధించిన ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు మానవత రీజియన్ చైర్మన్, ఉంగుటూరు మండల అధ్యక్షుడు గంజి రవి తెలిపారు. ఉదయం 9 నుంచి 1గంట వరకు ఉచిత వైద్యశిబిరంలో రూ.2,500 విలువచేసే ఎముక సాంద్రత తెలిపే పరీక్ష ఉచితంగా చేస్తారని, మందులు అందిస్తారని తెలిపారు. ఈ శిబిరంలో రాజమహేంద్రవరం వేద స్పైన్ ఆసుపత్రి స్పైన్ సర్జన్ తేజో ఫణీంద్ర, వైద్యసేవలు అందిస్తారని గోపి, రవి తెలిపారు.